పత్రికాప్రకటన కాకినాడ, 28.6.2018

రైతు సంక్షేమంతో వ్యవసాయరంగంలో రెండంకెల వృద్ధి సాధనే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు.

గురువారం ఉదయం కరప మండలం నడకుదురు గ్రామంలో నిర్వహించిన ఏరువాక పౌర్ణమి కార్యక్రమానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. జ్యేష్ఠ శుద్ధ పౌర్ణమి పురస్కరించి ఆయన సాంప్రదాయ నాగలి, ఎద్దుల పూజలు నిర్వహించి, అరక దున్నడంతో జిల్లాలో ఈ యేటి సార్వా సాగు కార్యక్రమాలకు శుభారంభం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఈ యేడు పాడిపంటలతో సుభిక్షం కావాలని కాంక్షిస్తూ రైతులందరికీ ఏరువాక పౌర్ణమి శుభాభినందనలు తెలియజేసారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసి ఎన్నో కార్యక్రమాలతో అన్నదాతలకు అండగా నిలుస్తోందన్నారు. వివిధ ఫాస్ట్‌ట్రాక్ ప్రోజెక్ట్‌ల ద్వారా రాష్ట్ర రైతులకు రెండు పంటలకూ నీరందిస్తున్నామని, పోలవరం ప్రోజెక్ట్‌ను పూర్తి చేసి రాష్ట్రాన్ని సశ్యశ్యామలం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. నీరు-చెట్టు కార్యక్రమాల ద్వారా చేపట్టిన కాల్వలు, డ్రయిన్‌లు, చెరువుల పనులతో భూగర్భ జలాలు గణనీయంగా పెరిగాయని, తద్వారా గత సంవత్సరం వర్షాభావ పరిస్థితులు ఎదురైనా రైతులు అధిక ఉత్పాదనలు సాధించారన్నారు. రైతులకు విత్తనాలు, ఎరువులు, సూక్ష్మ పోషకాలను సబ్సిడితో అందించి, వారి ఉత్పత్తులకు మెరుగైన ధరలు కల్పిస్తున్నామని, కౌలు రైతులతో సహా అందరికీ సాగు రుణాలు అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వాల హయాంలో నిరాశా, నిస్పృహలతో రైతుల ఆత్మహత్యలు, క్రాప్ హాలిడేలకు పాల్పడడం జరిగింది, తమ ప్రభుత్వంలో రైతులు అందరూ ఆశావహ దృక్పధంతో, ఆనందంగా ఉన్నారన్నారు. రాష్ట్ర ఆర్ధిక వ్యవస్థలో ప్రాధమిక రంగం కీలక భాగస్వామ్యం వహిస్తోందని, ఈ రంగాన్ని ప్రోత్సాహం ద్వారా రెండెంకెల వృద్ధి రేటు సాధనకు ప్రభుత్వ కృషి చేస్తోందన్నారు. ఇందులో భాగంగా వ్యవసాయ, అనుబంధ రంగాల ద్వారా రైతాంగానికి అధిక ఆదాయం కల్పనకు ప్రత్యేక కార్యాచరణలు ఆయా శాఖల ద్వారా చేపట్టామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాలను, సంక్షేమాలను సద్వినియోగం చేసుకుని రైతులు అధిక ఉత్పాధన, ఆదాయాలను సాధించాలని మంత్రి చినరాజప్ప కోరారు.

అనంతరం నడకుదురు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన సభలో శాసన మండలి సభ్యులు చిక్కాల రామచంద్రరావు మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా మలిచేందుకు రాష్ట్రంలో 60లక్షల మంది రైతులకు 24 వేల కోట్ల మేరకు ప్రభుత్వం రుణమాఫీ చేసిందన్నారు. రాష్ట్రంలో 60 శాతం పైబడి జనాభా వ్యవసాయం మీదే ఆధారపడి ఉన్నారని అందుకే వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రత్యేక ప్రాధాన్యత నిస్తోందన్నారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల్లో రైతులు ఏ సమస్యలు లేకుండా ఆనందంగా ఉన్నారన్నారు. రుణమాఫీ పథకం ద్వారా తన నియోజక వర్గంలో 12142 రైతులు 70 కోట్ల 71 లక్షల మేరకు లబ్ది పొందారన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జేడి కెఎస్‌వి ప్రసాద్ గడచిన నాలుగేళ్లలో వ్యవసాయ శాఖ సాధించిన ప్రగతిని, అమలు పరిచిన రైతు సంక్షేమ కార్యక్రమాలను, అనుబంధ శాఖల అధికారులు తమ శాఖ ద్వారా రైతుల కొరకు అమలు పరస్తున్న కార్యక్రమాలను వివరించారు.

ఏరువాక పున్నమి వేడుకలను పురస్కరించి వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. అలాగే రైతులకు విత్తనాల కిట్‌లు, జింక్ సల్ఫేట్, బోరాన్ కిట్‌లను అతిథులు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో పశుసంవర్థక శాఖ జేడి డా. శివాజీ, ఆత్మా పిడి డా.పద్మజ, మార్కెటింగ్ ఏడి కిషోర్ కుమార్, మైక్రోఇరిగేషన్ పిడి రామ్మోహన్, హార్టికల్చర్ ఏడి గోపీకుమార్, మత్స్యశాఖ జెడి జయరాజు, డాట్ సెంటర్ సైంటిస్టు సీతారామశర్మ, వ్యవసాయ శాఖ డిడిలు రామారావు, నాగాచారి, మాధవరావు, ఏడిఏలు భవాని, రమేష్, ఏట మరిడయ్య, సంపర మార్కెట్ కమిటీ ఛైర్మన్ కర్రి వెంకట్రాజు, నడకుదురు సర్పంచ్ యాసలపు దుర్గాప్రసాద్, యంపిపి గుల్లిపల్లి శ్రీనివాసరావు, జడ్‌పిటిసి బుంగా సింహాద్రి, పిల్లి సత్యన్నారాయణమూర్తి, రైతుసంఘాల ప్రతినిధులు, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)